ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.08.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో ఆధునిక క్రీడా వ్యవస్థను రూపొందించడానికి ప్రభుత్వం పూర్తి గా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు.

2. భారత్ రక్షణ రంగంలో ఆత్మనిర్భరత దిశగా వేగంగా అడుగులు వేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

3. నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న భారతీయులందరి స్థితిగతులను , క్షేమ సమాచారాన్ని తెలుసుకునేందుకు అత్యవసర చర్యలు వేగవంతంగా జరుగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు.

4. భారత్, శ్రీలంక మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-0తో భారత్ కైవసం చేసుకుంది.

## REV DAY PM-KHELO INDIA DIALOGUE

దేశంలో ఆధునిక క్రీడా వ్యవస్థను రూపొందించడానికి ప్రభుత్వం పూర్తి గా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల నుండి ఆధునిక శిక్షణా కేంద్రాల వరకు , దేశవ్యాప్తంగా ప్రతి దశలో ప్రతిభకు తగిన సహకారం లభించే ఒక సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ఖేలో ఇండియా డైలాగ్ 'ను ఉద్దేశించి ప్రసంగించిన నరేంద్రమోదీ, క్రీడలు అంటే కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని , అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో దేశ క్రీడా నైపుణ్యాన్ని ,

యువశక్తిని ఏకం చేసే ఒక విశిష్ట లక్ష్యమని పేర్కొన్నారు. 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఎర్రకోట వేదికగా తాను ప్రకటించిన విషయాన్ని ప్రధానమంత్రి గుర్తు చేశారు.

NSD

**GUJ- KHELO INDIA DIALOGUE**

దేశ వ్యాప్తంగా బలమైన క్రీడా వ్యవస్థను , మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం 36 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసిందని కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. పాలాజ్‌లోని ఐఐటీ గాంధీనగర్‌లో జరిగిన 'ఖేలో ఇండియా డైలాగ్ ' సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. స్పోర్ట్స్ అకాడమీలను స్థాపించడానికి , ఉత్సాహపూరితమైన క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి , మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఈ నిధులను వినియోగిస్తామని ఆయన అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారులకు అంతర్జాతీయ వేదికలపై పోటీపడే అవకాశాలు లభించేలా ఇది తోడ్పడుతుందని మంత్రి పేర్కొన్నారు.

S/B ... మన్సుఖ్ మాండవీయ

NSD

**RIJIJU - KHELO INDIA**

దేశంలో సాంప్రదాయ క్రీడలను ఉత్సాహపూరితమైన క్రీడా సంస్కృతిగా మలచాల్సిన అవసరం ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని హిందూ కాలేజీలో జరిగిన 'ఖేలో ఇండియా డైలాగ్ 'లో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ఒక బలమైన క్రీడా వ్యవస్థను అభివృద్ధి చేస్తోందని రిజిజు చెప్పారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

NSD

**EVE MP-RAJNATH**

గత దశాబ్ద కాలంలో దేశీయ రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగి 1.8 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందని , ఎగుమతులు కూడా 39 వేల కోట్ల రూపాయల కు పైగా పెరిగాయని, భారత్ రక్షణ రంగంలో ఆత్మనిర్భరత దిశగా వేగంగా అడుగులు వేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని 57 ఏళ్ల చరిత్ర కలిగిన జబల్‌పూర్ వెహికల్ ఫ్యాక్టరీలో టీ-సిరీస్ యుద్ధ ట్యాంకుల సమగ్ర మరమ్మతులు కోసం నిర్మించనున్న 472 కోట్ల రూపాయల విలువైన నూతన కేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. 2028-29 ఆర్థిక సంవత్సరం నాటికి రక్షణ ఎగుమతులను 50 వేల కోట్లకు చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. భారతదేశం కేవలం ఆయుధాలను తయారు చేయడమే కాకుండా, వాటి నిర్వహణ, సమగ్ర మరమ్మతులు, ఆధునీకరణ చేసే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకుంటోందని ఆయన తెలిపారు.

NSD

**REV INDIA - NEPAL FLASH FLOODS**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల ప్రమాదంలో చిక్కుకున్న భారత పౌరులను గుర్తించి , కాపాడేందుకు భారతదేశం సహాయక చర్యలను వేగవంతం చేసింది. న్యూఢిల్లీలో ఈరోజు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేఖరులతో మాట్లాడుతూ... ఈ దుర్ఘటన జరిగిన సమయంలో నేపాల్‌లో ఉన్న 288 మంది భారతీయ పౌరులతో ఇంకా సంబంధాలు పునరుద్ధరణ కాలేదని తెలిపారు. త్రిశూలి-1 విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయులు కూడా వీరిలో ఉన్నారని అన్నారు. బాధిత ప్రాంతంలో సమాచార వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో , అక్కడి సమాచారం సేకరించేందుకు కాఠ్‌మాండూలోని భారత రాయబార కార్యాలయం ప్రాజెక్ట్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని పేర్కొన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న భారతీయులతో సంప్రదింపులు జరిపేందుకు నేపాల్ అధికారుల సహకారంతో భారత యంత్రాంగం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. కైలాస

మానససరోవర్ యాత్రకు వెళ్లిన తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయ పౌరులను నేపాల్‌లో రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

బైట్ ... రణధీర్ జైశ్వాల్

విదేశాంగ మంత్రిత్వ శాఖలో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని , ఇది 24 గంటలూ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

NSD

**JAISHANKAR - NEPAL FLOODS**

నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న భారతీయులందరి స్థితిగతులను , క్షేమ సమాచారాన్ని తెలుసుకునేందుకు అత్యవసర చర్యలు వేగవంతంగా జరుగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు. నేపాల్‌లో ఏర్పడిన వరద పరిస్థితిపై న్యూఢిల్లీలో విదేశాంగ కార్యదర్శి , కాఠ్‌మాండూ, బీజింగ్‌లలోని భారత రాయబారులతో డాక్టర్ జైశంకర్ ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ విషయమై వివిధ మంత్రిత్వ శాఖలు , రాష్ట్ర ప్రభుత్వాలు, టూర్ ఆపరేటర్లు, ప్రాజెక్ట్ అధికారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ నిరంతరం సమన్వయం చేసుకుంటోందని ఆయన సామాజిక మాధ్యమ వేదికగా వెల్లడించారు.

NSD

**EVE NEPAL FLOOD**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మరణించిన వారి సంఖ్య ఈరోజు 270 కి చేరింది. ఈ విపత్తులో, 288 మంది భారతీయ పర్యాటకులతో సహా గల్లంతైన వేలాది మంది కోసం నేపాల్ అధికారులు సహాయక చర్యలను వేగవంతం చేశారు.

NSD

**MEA - PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ శనివారం నుండి ఉజ్బెకిస్థాన్ , కిర్గిజ్ రిపబ్లిక్ లలో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ మాట్లాడుతూ... తమ పర్యటనలో మొదటి భాగంగా ఉజ్బెకిస్థాన్

అధ్యక్షుడు షావ్‌కత్ మిర్జియోయేవ్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి తాష్కెంట్‌లో రెండు రోజుల పాటు అధికారిక పర్యటన చేస్తారని తెలిపారు. భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు నరేంద్ర మోదీ , అధ్యక్షుడు మిర్జియోయేవ్‌తో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. తాష్కెంట్ నుండి ప్రధానమంత్రి కిర్గిజిస్తాన్ లోని బిష్కెక్ చేరుకుంటారు. కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ఈ నెల 31న జరిగే 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. మధ్య ఆసియా సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా జరిగే 6వ 'వరల్డ్ నోమాడ్ గేమ్స్' ప్రారంభోత్సవంలో కూడా ఆయన పాల్గొంటారు.

NSD

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 30వ తేదీ, ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 13 7 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

NSD

### భారత్ - శ్రీలంక క్రికెట్ డ్రా

కొలంబోలో జరిగిన ఐదో రోజైన చివరి రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య శ్రీలంక జట్టు తమ రెండో ఇన్నింగ్స్ లో 9 వికెట్ల నష్టానికి 429 పరుగులు చేయడంతో భారత్, శ్రీలంక మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ డ్రా అయినప్పటికీ , శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-0తో కైవసం చేసుకుంది. రెండో టెస్టులో

తొలి ఇన్నింగ్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 9 వికెట్ల నష్టానికి 503 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, అనంతరం శ్రీలంకను 290 పరుగులకే ఆలౌట్ చేసి 213 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది.

NSD

**GADKARI- SUSTAINABLE DEVELOPMANT**

దేశం అభివృద్ధి సాధించాలి అంటే స్పష్టమైన దార్శనికత , భవిష్యత్ ప్రణాళిక ఎంతో కీలకమని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈరోజు జరిగిన 21వ గ్లోబల్ సస్టైనబిలిటీ సమ్మిట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రసంగించారు. భారతదేశ సుస్థిరాభివృద్ధి కోసం పనిచేస్తున్న అన్ని భాగస్వామ్య వర్గాల మధ్య సహకారం , సమన్వయం, నిరంతర సంప్రదింపులు అవసరమని గడ్కరీ స్పష్టం చేశారు. పరిశ్రమలు, వాణిజ్యం, వ్యాపారం, వ్యవసాయం, పర్యాటక రంగాలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దార్శనికత ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా , కాలుష్య రహితంగా, స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన చేసినవిగా ఉండాలని చెప్పిన ఆయన , ఇతర దేశాలపై ఆధారపడే దిగుమతులను తగ్గించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

NSD

**BISHAL DP-I 27.08.2026**

**REV DAY PM-KHELO INDIA DIALOGUE**

Prime Minister Narendra Modi has said that the government is fully committed to creating a modern sports ecosystem for India in the 21st century. He said, from sports universities to modern training centres, an ecosystem is being developed across the country where talent receives support at every stage. Addressing the Khelo India Dialogue through video conferencing today, Mr Modi said that sports is not limited merely to winning medals, rather, it is a mission to unite India's sporting prowess and youth power in the building of a developed India. He said, every district has the potential to shine on the global sports map. The Prime Minister said, he had announced from the ramparts of Red Fort that a big talent hunt to identify kids from 5 to 15 years of age in sports. He emphasized

the need to focus not only on the sport a child is interested in, but also on identifying the sport they are best suited for. The Prime Minister assured to provide all possible support from the government for this.

(**Byte - Narendra Modi)**

The Prime Minister exressed happiness that today sports has emerged as an excellent career and profession in India. Mr Modi said, sports does not just teach to become champions, but also to become better competitors. He said, the Khelo India Samvad is not merely a program for discussing sports but it is a platform for dialogue where every single idea can give a new direction to the nation's sports vision. Prime Minister said, these new ideas from the power of countr's youth will become the strength that helps realise the vision of Viksit Bharat

(**Byte - Narendra Modi)**

Speaking on the occasion, Union Minister for Youth Affairs and Sports Mansukh Mandaviya said that under the leadership of Prime Minister Modi, sports has emerged as a national priority and an important instrument of youth empowerment. He said, India's sports ecosystem is now moving beyond infrastructure and medals as initiatives such as the Fit India Movement and Sunday on Cycle encouraging citizens to make fitness a part of everyday life. The Minister said that the National Sports Governance Act is promoting transparency, accountability and strengthening fair opportunities in sports, so that talented sportspersons receive an equal platform to demonstrate their abilities. Dr Mandiviya said the government's approach is aimed at making India's youth active partners in the journey towards a Viksit Bharat.

(**Byte - Mansukh Mandaviya)**

The Programme was organized as part of the National Sports Day 2026 celebrations by Mera Yuva Bharat (MY Bharat). It was conducted across the country with participation of youth at two colleges in every district across States and Union Territories. The event brought together sports, youth leadership, civic responsibility, volunteering, fitness and nation-building on a common platform. The Khelo India Dialogue dialogue provided a direct channel for young people to engage with the country's sporting ambitions, while ensuring that their ideas and perspectives become part of the continuing conversation on India's youth and sports ecosystem. The Khelo India Dialogue is being held in line with the Prime Minister Narendra Modi’s vision of building a fit, disciplined and sporting nation and placing the aspirations of youth at the centre of the national

development agenda.

<><>DIPENDRA/ANAND/1231

**BS EP-I 27.08.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 137th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>ANUPAM/1841**

**BS EP-I 27.08.2026**

**EVE MP-RAJNATH**

Defence Minister Rajnath Singh has said the country is moving towards self-reliance in the defence sector as defence production has nearly quadrupled to around 1.8 lakh crore rupees and exports have surged to nearly 39 thousand crore rupees over the last decade. The Defence Minister made the remarks after laying the foundation stone of a 472-crore rupees facility for the overhaul of T-series battle tanks at the 57-year-old Vehicle Factory Jabalpur (VFJ), in Madhya Pradesh. Mr Singh said, the government has set a target of achieving defence exports worth 50 thousand crore rupees by 2028-29 fiscal. He said India was not only manufacturing weapons domestically but was also developing the capability to maintain, overhaul and upgrade them.

He described the tank overhaul project as a major milestone for India's self-reliant industrial ecosystem. He added, the project would also open up employment opportunities for local people. Expressing confidence that the facility would be completed on schedule and to high-quality standards, Singh said the upcoming project would overhaul 80 T-72 and T-90 tanks annually. He said, the Indian Army requires the overhaul of around 230 such tanks every year. He added that the Heavy Vehicles Factory (HVF) at Avadi currently overhauls around 150 tanks annually, and the new facility at VFJ will bridge the remaining shortfall, the defence minister said. VFJ, Established in 1969, initially produced Shaktiman 3-

tonne vehicles in collaboration with Germany's MAN, as well as Nissan 1T and Jonga vehicles in collaboration with Japan's Nissan Motors Co.

The factory complex is spread over 330 acres, while its adjoining estate covers another 600 acres, officials said.

**<<<>>> SANJIO/ PTI/1731**

**BS EP-I 27-08-2026**

**MEA-PM VISIT**

Prime Minister Narendra Modi will be on a four-day visit to Uzbekistan and Kyrgyz Republic starting this Saturday. Addressing a press conference in New Delhi, External Affairs Ministry Secretary (West) Sibi George said that on the first leg of his visit, the Prime Minister will undertake a two-day State Visit to Tashkent, Uzbekistan at the invitation of the President of Uzbekistan Shavkat Mirziyoyev. During the visit, Mr Modi will hold delegation-level talks with President Mirziyoyev to further strengthen the strategic partnership between India and Uzbekistan. He informed that the two leaders will also review cooperation in trade and investment, defence, digital connectivity, energy, education and people-to-people domains and set the agenda for the road ahead.

**[S/B- SIBI GEORGE]**

From Tashkent, the Prime Minister will travel to Bishkek, Kyrgyzstan to participate in the 26th Shanghai Cooperation Organization (SCO) Summit on the 31$^{st}$ of this month at the invitation of the President of Kyrgyz Republic Sadyr Zhaparov. The Secretary noted that during the two-day visit, Prime Minister Modi will address the Summit where he will highlight India’s priorities of Security, Connectivity and Opportunity at the forum. The Prime Minister is also scheduled to hold bilateral meetings with SCO leaders on the sidelines of the Summit. He will also attend the Opening Ceremony of the 6th World Nomad Games, a celebration of the rich cultural heritage of Central Asia. External Affairs Ministry said that the Summit marks the 25th anniversary of the Shanghai Cooperation Organization, of which India has been a full member since 2017.

**[S/B- SIBI GEORGE]**

**<<<>> PRIYA/DIPENDRA/1649**

**BS EP-II 27.08.2026**

**EVE NEPAL FLOOD**

The death toll in the massive flash floods in Nepal today rose to 270, as authorities in Nepal race against time to find thousands of missing people, including 288 Indian tourists, in one of the country's worst disasters in recent years. The flash floods yesterday wreaked havoc across three districts in Nepal. Nepal Police said that 93 more bodies were recovered today.

According to Nepal Police spokesperson Abi Narayan Kafle, the bodies recovered so far include 108 in Chitwan, 62 in Nawalparasi East, 27 in Dhading, 20 in Gorkha, 17 in Rasuwa, 15 in Nawalparasi West, 12 in Nuwakot, and nine in Tanahun.

Authorities in Tibet and Nepal have reported over 1,300 people missing as of today, out of these, many were foreigners. Both authorities reported that people from more than 30 countries are missing, mainly from India, the United States, Malaysia, Ukraine, Australia, Britain, Canada, South Korea, Singapore, Germany and Russia.

Nepal Police spokesperson Kafle said, over 800 stranded people, including those injured, have been rescued from the affected areas, so far. The flash floods were caused after an avalanche blocked the flow of the Lhende tributary of the Bhotekoshi and first hit Timure, near Nepal's border with China at Rasuwagadhi.

**<<<>>> SANJIO/PTI/1647**

**BS EP-I 27.08.2026**

**INDIA - NEPAL FLASH FLOOD**

India has stepped up efforts to trace and rescue Indian nationals stranded in Nepal due to flash flood tragedy. Addressing media in New Delhi today, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that contact has not been established with 288 Indian nationals who were present in Nepal when the tragedy occurred. It include 73 Indians who were working on the Trishuli-1 power project. He said, the Indian Embassy in Kathmandu is in touch with the project authorities to gather information, as communication links in the affected area have been disrupted. He said, the Indian authorities are making all possible efforts, in coordination with the Nepalese authorities, to establish contact with the stranded Indians and ensure their safety.

(**S/B- Randhir Jaiswal)**

Mr Jaishwal said that Prime Minister Narendra Modi had yesterday spoken to his Nepalese counterpart and conveyed deepest condolences over the loss of lives. He assured that India stands in solidarity with the people of Nepal and offered all possible humanitarian assistance.

**<><>DIPENDRA/ANAND/1510**

**BISHAL : SAPNA DP-I 27.08.2026**

**GUJ-KHELO INDIA DIALOGUE**

Union Minister for Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya has said the central government has sanctioned 36,000 crore rupees to build a robust sports ecosystem and infrastructure across the country.

Speaking to the media on the sidelines of the 'Khelo India Dialogue' at IIT Gandhinagar in Palaj, Dr. Mandaviya emphasized that this fund will be utilized to establish sports academies, promote a vibrant sports culture, and strengthen infrastructure, ensuring that talented athletes from both rural and urban areas get opportunities to compete on global platforms.

**Byte : Mansukh Mandaviya**

He added that under the leadership of Prime Minister Narendra Modi, a nationwide campaign is underway to boost youth participation in sports, reflecting the vision of a 'Viksit Bharat'.

**<><><>APARNA KHUNT/AHMEDABAD/MAIL/1344 HRS**

**BHUPENDRA EPII 27.08.26**

**INDIA- SRILANKA CRICKET DRAW**

In Men's Cricket, second and final Test between India and Sri Lanka ended in a draw with hosts at 429 for 9 in their second innings on fifth and final day in Colombo. Despite the draw, the Shubman Gill-led side clinched the two-match series 1-0. Batting first in the second Test, India declared at 503 for 9 before bowling Sri Lanka out for 290 to secure a 213-run first-innings lead. The visitors enforced the follow-on, but Sri Lanka showed remarkable resilience in their second innings. They reached 429 for 9, taking a lead of 216 runs, before both captains agreed to call off the match.

**<><><> VIKAS/NET/1737**

**BISHAL DP-I 27.08.2026**

**GADKARI - SUSTAINABLE DEVELOPMENT**

Road Transport and Highways Minister Nitin Gadkari has stressed that futuristic planning and vision is crucial for ensuring sustainable development in the country. Addressing the 21st Global Sustainability Summit through video conferencing today, Mr. Gadkari emphasised the need for cooperation, coordination and communication among all stakeholders working towards India's sustainable development. He said challenges should be converted into opportunities through proper planning and a clear vision. The Minister said economic development requires a futuristic vision for industry, trade, business, agriculture and tourism. He said development projects should be cost-effective, pollution-free, indigenous and aimed at reducing dependence on imports.

(**Byte - Nitin Gadkari)**

**<><>DIPENDRA/1320**